# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 20.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 225 ॥ వెల (Price) రూ.6.50 | షష్ఠి

సోమవారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-05. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి ఉదయం 9-58 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: హస్త రాత్రి 8-29 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-32 నుంచి మర్నాడు ఉదయం 7-20 వరకు. రాహుకాలం: ఉదయం 8-14 నుంచి ఉదయం 9-38 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-34 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-04 నుంచి పగలు 3-49 వరకు. అమృతకాలం: పగలు 1-44 నుంచి పగలు 3-32 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## ట్రంప్ 2.0 నేడు ప్రమాణం



అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి › 7

నాడు నిరసనలు.. నేడు సంబురాలు

వాషింగ్టన్‌కు మద్దతుదారులు

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..








నాట్లు వేసిన నెల రోజులకే నీళ్లు అందక సూర్యాపేట జిల్లా నాగారం మండలంలో ఎండిపోయిన వరి పొలం

# నాట్ల దశలోనే నీటి గోస



### నీటి కోసం రోడ్డెక్కుతున్న రైతులు

ఎండుతున్న పొలాలను చూపుతూ నిరసనలు

నోటికి నల్లబట్టతో రాజాపేటలో మౌనదీక్ష › 5

- యాసంగికి సాగునీరివ్వని కాంగ్రెస్ సర్కారు
- నెల గడవక ముందే ఎండుతున్న పంటలు
- మధ్యమానేరు చివరి ఆయకట్టుకు అందని నీళ్లు
- ఎస్సారెస్పీ, నారాయణపూర్ కింద ఇదే స్థితి
- చెరువులు నింపడంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యం

కరీంనగర్/సూర్యాపేట, జనవరి 19 (నమస్తే తెలంగాణ)/ రాజాపేట : ధాన్యం పండించడంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన 'తెలంగాణ'లో మళ్లీ సాగునీటి దైన్యం నెలకొన్నది. పదేండ్ల పాటు పచ్చగా కళకళలాడి సిరులు పండించిన పొలాలు.. ఈ యాసంగిలో చాలాచోట్ల పడావుపడి వెక్కిరిస్తున్నాయి. 'తలాపున గోదావరి, మన › 5వ పేజీలో

# రోజుకో రైతు బలి!

## తెలంగాణలో అన్నదాతల మరణ మృదంగం




- రైతాంగం గోసపుచ్చుకుంటున్న ప్రభుత్వ అసమర్థత
- ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యంతో నీటి కటకట
- పెట్టుబడి అందక, పంట పూర్తిగా కొనక అవస్థలు
- అరకొర మాఫీతో రైతులకు పెరిగిన రుణబాధలు

కాంగ్రెస్ పాలనలో **408 రోజులు**

రైతు ఆత్మహత్యలు **402**

రైతు ఏడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిదికాదంటారు. ఆ సత్యాన్ని ఎరిగిన కేసీఆర్.. రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది. అప్పుల పాలై రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.



### ఆత్మహత్యలు కావవి సర్కారు హత్యలే

అన్నం పెట్టే రైతుల ఉసురెందుకు తీస్తున్నరు?

సర్కారు మొద్దునిద్ర నటిస్తుండటం దుర్మార్గం

› 2 నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు



### రాహుల్.. కండ్లుంటే ఇటు చూడు

ఆత్మహత్యలపై కాంగ్రెస్ దగాకోరు ప్రచారం

40% కూడా రుణమాఫీ కాలేదనేందుకు › 2

దేవ్‌రావ్ మరణోదంతమే నిదర్శనం : కేటీఆర్



### భారమైన రుణం.. బలవన్మరణం

ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్య › 2

రెండ్రోజుల్లో ఇద్దరి మృతి

పంట దిగుబడి లేక.. సర్కార్ సాయం అందక అప్పులపాలు

### మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య › 2

గిరాకీ లేక.. కిస్తీలు కట్టలేక

ఖమ్మం జిల్లాలో ఘటన

# రివర్స్ గోదారి

## జలాల వినియోగంలో మళ్లీ ఉమ్మడి ఏపీనాటి పరిస్థితులు

రాష్ట్రం ఏర్పడేనాటికి గోదావరి జలాల వినియోగంలో తెలంగాణ ఏ స్థాయిలో ఉన్నదో ఇప్పుడు మళ్లీ అదే స్థాయికి దిగజారుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో ఎగువ నుంచి శ్రీరాంసాగర్‌కు వరద వస్తే తప్ప, ఆయకట్టు రైతులు బతికి బట్టకట్టలేని పరిస్థితులు ఉండేవి. కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతుల తలరాతను మార్చి, ప్రధాన గోదావరి ఎండిపోయినా ప్రాణహిత జలాలతో సాగు నీటికి ఢోకా లేకుండా చేసింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దశాబ్దం కిందటి విషాద దృశ్యాలు మళ్లీ కనిపిస్తున్నాయి. నీటి కోసం రైతులు మళ్లీ మొగులు దిక్కు చూసే దుస్థితి దాపురిస్తున్నది.



- తెలంగాణ రైతులు మళ్లీ మొగులు దిక్కు చూడాల్సిన దుస్థితి
- కాళేశ్వరంను ఎండబెట్టడంతో దిగువకు ప్రాణహిత జలాలు
- కేంద్రం-రాష్ట్రం హైడ్రామాతో 36 టీఎంసీల నిల్వకు మంగళం
- ప్రధాన గోదావరికి వరదొస్తేనే 25 లక్షలకుపైగా ఎకరాలకు నీరు
- పదేండ్లలో పెంచుకున్న 141 టీఎంసీల నిల్వకూ వరుణుడే దిక్కు

(గుండాల కృష్ణ)

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 19 (నమస్తే తెలంగాణ): నవ్విపోడి ముందు జారిపడినట్టు.. తెలంగాణలో గోదావరి జలాల వినియోగం పెరుగుదల మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బరాజ్‌లను ఎండబెట్టడంతో ఇకనుంచి ప్రధాన గోదావరికి వరద వస్తే తప్ప, దాదాపు 25 లక్షలకుపైగా ఎకరాలకు సాగునీరు అందేలా లేదు. గత ఆరేడేండ్లుగా శ్రీరాంసాగర్‌కు ఇన్‌ఫ్లోలు ఆశాజనకంగానే ఉన్నాయి. గత 20 ఏండ్ల రికార్డులను పరిశీలిస్తే, వరుసగా మూడేండ్లపాటు ఎగువ నుంచి చుక్క నీరులేక ఎస్సారెస్పీ ఎండిపోయిన › 5వ పేజీలో

### ఫ్లాట్ల అమ్మకం పేరుతో భారీ మోసం

300 మందిని ముంచి 225 కోట్లు దండుకున్న యూనివర్సల్ రియల్టర్స్

బాధితుల ఫిర్యాదుతో › 8

9 మంది యూఆర్‌పీఎల్ డైరెక్టర్లపై కేసు నమోదు

### రైతులతో చర్చలకు కేంద్రం సంసిద్ధత

ఫిబ్రవరి 14న చర్చలకు రావాలంటూ పిలుపు › 7

రిపబ్లిక్‌డే రోజు నిరసనల్లో మార్పు లేదన్న రైతులు

• కాంగ్రెస్ మరో యూ- టర్న్

### 'కారుణ్యం'పై కాఠిన్యం

- హోంగార్డుల నోట్లో మట్టికొట్టిన సీఎం రేవంత్
- నియామకాలు లేవంటూ సర్కారు ఉత్తర్వులు
- గతనెల 30నే ఆర్డర్స్.. ఆలస్యంగా వెలుగులోకి
- ఎన్నికల్లో నియామకాలు, పర్మినెంట్‌కు హామీ
- మాట మార్చడంపై హోంగార్డుల ఆగ్రహం



హైదరాబాద్, జనవరి 19 (నమస్తే తెలంగాణ): హోంగార్డుల నోట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టింది. చనిపోయిన హోంగార్డుల స్థానంలో వారి కుటుంబీకులకు ఇచ్చే కారుణ్య నియామకంపై ప్రభుత్వం యూటర్న్ తీసుకున్నది. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ అలవిగాని హామీలు ఇచ్చి.. నేడు వాటిని నెరవేర్చకుండా వందలాది › 6వ పేజీలో




### డెడ్‌లైన్ ముంగిట ఆరోగ్య భద్రత

నేటితో గడువు ముగియనున్న పోలీసు ఆరోగ్య భద్రత పథకం

పెండింగ్ బకాయిల చెల్లింపులపై నిర్ణయం తీసుకోని ప్రభుత్వం

దవాఖానల్లో నిలిచిన వైద్యసేవలు

కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంపై పోలీసు కుటుంబాల ఆవేదన › 6


Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 122 | 209 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 144 | 238 |

Conditions Apply.

Issued in the interest of consumers




మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడుపులలో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు › 8

### అప్లికేషన్లు 300.. అర్హులు 40 మందే!

గందరగోళంగా రేషన్‌కార్డుల జాబితా.. గ్రామాల్లో రచ్చ

కార్యదర్శిని నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు



### నేడు కలెక్టరేట్ల ముట్టడి

నేతన్నల రాష్ట్రవ్యాప్త ఆందోళన

చేనేత రంగం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ › 3

ఏడాదిగా వివిధ రూపాల్లో నిరసన


